క్లుప్తంగా

ఖాజీలను కలిసిన సమన్వయకర్త



సమన్వయకర్త మక్బూల్ అహ్మద్‌కు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఖాజీలు

కదిరి అర్బన్: పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఖాజీల సంఘం అధ్యక్షుడు, కదిరి ప్రభుత్వ ఖాజీ రఫిక్ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయ కర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ నియోజకవర్గం లోని ప్రభుత్వ ఖాజీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఖాజీల ఉద్యోగ కాలపరిమితిని మూడేళ్ల నుంచి పదేళ్లకు పెంచుతూ జీఓ జారీ చేయడం పై ఖాజీలు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తమ ధ్రువీకరణ పత్రాలు, గుర్తింపు కార్డులు త్వరగా వచ్చేలా కృషి చేయాలని ఖాజీలు కోరగా.. ముఖ్యమంత్రితో మాట్లాడుతామని సమన్వయకర్త హామీ ఇచ్చారు.

మదరసా ప్రారంభం

కదిరి అర్బన్: కాళసముద్రంలో నూతనంగా నిర్మించిన మదరసా అస్ హబే సుఫ్ఫాను బుధ వారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఇంద్రప్రసాద్‌రెడ్డి, పార్టీ నాయకులు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు



కునుకుంట్లలో చిన్నారులకు టీకా వేస్తున్న సిబ్బంది

తాడిమర్రి: మండలంలోని తాడిమర్రి, కును కుంట్ల, పెద్దకోట్ల, నార్సింపల్లి, చిల్లవారిపల్లి, చిన్నచిగుళ్లరేవు, దాడితోట, పిన్నదరి, ఎం.అగ్ర హారం తదితర గ్రామాల వైఎస్సార్ హెల్త్ క్లినిక్ లలో బుధవారం చిన్నారులకు బీసీజీ, పెంటా, ఎమ్మార్, డీపీటీ, న్యుమోనియా, హెపటైటీస్ బీ తదితర వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అలాగే గర్భిణులకు కూడా వారు వ్యాధి నిరో ధక టీకాలు వేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం లు సుగుణమ్మ, కోమలి, కృష్ణమ్మ, లక్ష్మీకాం తమ్మ, ఆరోగ్య కార్యకర్తలు హర్షవర్ధన్‌రెడ్డి, రంగనాయులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మహా గర్జనకు తరలిరండి

ధర్మవరం అర్బన్: వికలాంగుల మహా గర్జన–చలో అమరావతికి పెద్ద సంఖ్యలో తరలి రావాలని మహాజన సోషలిస్ట్ పార్టీ ధర్మవరం ఇన్‌చార్జ్ బూదెప్ప తెలిపారు. పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద చలో అమరావతి కరపత్రాలు విడుదల చేశారు.


గిరిజన జన గర్జనను విజయవంతం చేయండి

కదిరి టౌన్: పుట్టపర్తిలో ఈ నెల 10న నిర్వహిం చే వైఎస్సార్‌సీపీ గిరిజన జన గర్జనను విజ యవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. పట్టణంలో మక్బూల్ అహ్మద్ కార్యాలయంలో బుధవారం గిరిజన నాయకులతో కలిసి మహాసభ పోస్టర్లను ఆవి ష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీ రాష్ట్ర జోనల్ ఇన్‌చార్జ్ డుగావత్ రమేష్ నాయక్, రాష్ట్ర అధి కార ప్రతినిధి కుళ్లాయప్ప, జిల్లా అధ్యక్షులు తిరుపాల్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గాండ్లపెంట: ఉపాధి హామీ కింద పండ్లతోటల పెంపకానికి సన్న, చిన్నకారు రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ రామానాయక్, ఏపీఓ మంజునాథ్ బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25లోగా సన్న, చిన్న కారు ధ్రువీకరణ పత్రాన్ని దరఖాస్తుకు జతపరిచి స్థానిక క్షేత్రసహాయకు డికి లేదా ఉపాధిహామీ కార్యాలయంలో అందించాలని సూచించారు. అర్హులైన రైతులకు 18 రకాల పండ్ల మొక్కలను అం దిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎకరాకు రూ.లక్ష ఖర్చుతో మొక్కల పెంపకం చేపట్టవచ్చని తెలిపారు.

'ఉపాధి'పై అవగాహన కల్పించాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఏపీడీ

నల్లచెరువు: ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏపీడీ రమేష్‌బాబు సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ రాణెమ్మ, ఏపీఓ మంజుల ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ముఖ్య అతిథి ఏపీడీ పాల్గొని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండ్లతోటలపై రైతు లకు అవగాహన కల్పించి పండ్ల తోటలు పెంప కానికి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.

పేదలకు సొంతింటి భాగ్యం

"మాకు గతంలో వేరుగా కాలనీలు ఇం డేవి. కాస్త అవమానంగా భావించే వాళ్లం. కానీ ఈ ప్రభుత్వంలో అలా కాదు. ఇళ్ల పట్టాల నంబర్ల ప్రకారం లాటరీ ద్వారా స్థలాలు కేటాయించారు. అందులో మాకు ఏ ప్లాటు వస్తే అదే ఇచ్చారు. కుల,మతాల ప్రస్తావన లేకుండా అందరికీ కలిపి ఒకేచోట ఇళ్లిచ్చారు. ఇలా చేయడం మాకు సంతోషం గా ఉంది. కులం పేరుతో దూరంగా పెట్టే విధానం తొలగించడం గొప్ప విషయం."

– వైఎస్సార్– జగనన్న కాలనీలోని ఓ మహిళ

- జగనన్న కాలనీల్లో జోరుగా ఇళ్ల నిర్మాణాలు
- అన్ని వసతులతో కాలనీల ఏర్పాటు
- సెంటు స్థలం రూ.10 లక్షల పైమాటే

కదిరిలో ఇళ్ల నిర్మాణ వివరాలు

సంవత్సరం	లబ్ధిదారులు	నిధులు(కోట్లలో)
2019-20	3,254	20.05
2020-21	----	----
2021-22	----	----
2022-23	1,248	7.37
2023-24	1,450	2.43



జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లు

కదిరి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరుతోంది. అర్హు లైన పేదలందరికీ ప్రభుత్వం పక్కా గృహాలను మంజూరు చేసింది. ముందుగా ఇంటి పట్టాలు మంజూరు చేసి ఆ తర్వాత జగనన్న లేఅవుట్లలో ఇంటి ప్లాట్లు కేటాయించింది. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంటు, ఇను ముతో పాటు అన్ని రకాల సామగ్రిని అందిస్తోం ది. కొత్తగా నిర్మిస్తున్న వైఎస్సార్ జగనన్న కాల నీల్లో తాగునీరు, ఉచిత విద్యుత్, రహదారులతో పాటు అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసిం ది. దీంతో దశాబ్దాలుగా ఇల్లులేని పేదల సొంతిం టి కలను జగన్ ప్రభుత్వం సాకారం చేసింది. కదిరి నియోజకవర్గంలో వైఎస్సార్ జగనన్న కాల నీల్లో పేదల పక్కా ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి.

కదిరికే 5,502 ఇళ్ల మంజూరు

పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లాకు 64,029 ఇళ్లు మంజూరు చేయగా అందులో కదిరి నియోజకవర్గానికే 5,502 ఇళ్లు ఇచ్చారు. గతంలో ఎన్నడూ ఇంత పెద్ద సం ఖ్యలో ఇళ్లు మంజూరు కాలేదు. కదిరి మున్సిపల్ పరిధిలో రెండు విడతల్లో 3,254 ఇళ్లు, కదిరి రూర ల్‌లో 236, గాండ్లపెంటకు 293, ఎన్‌పీ కుంటకు 128, నల్లచెరువుకు 75, తలుపులకు 273, తనక ల్లుకు 243 ఇండ్లు ఇలా మొత్తం 4,502 ఇళ్లు మం జూరు చేశారు. వీరంతా తమ సొంతింటి కల సాకారం చేసుకునేందుకు ఎంతో ఆనందంతో ఇళ్లను నిర్మించుకుంటున్నారు. అలాగే ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భం గా గతేడాది డిసెంబర్ 21న మూడో విడతలో కదిరి పట్టణ పరిధిలో ఇల్లులేని మరో 1,450 మందికి సర్వే నెం.1, 21, 41, 1777లలో ఇళ్ల స్థలాలు మం జూరు చేశారు.

సకాలంలో బిల్లుల చెల్లింపు

'వైఎస్సార్ జగనన్న కాలనీ'ల్లో ఇళ్లు నిర్మించుకుం టున్న లబ్ధిదారులకు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లిస్తోంది. ఈ లేఅవుట్లలో విద్యుత్ స్తం భాలు నాటడం, వైర్లు లాగడం, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి పనులు చకచక జరిగి పోతు న్నాయి. ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి కాలనీలో నీటి సమస్య లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసు కుంటోంది. పూర్తయిన ఇళ్లకు కరెంటుతో పాటు మంచినీటి కొళాయి కనెక్షన్ సైతం ఇస్తున్నారు. ఇళ్లు సకాలంలో పూర్తయ్యేందుకు హౌసింగ్ అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

పేదల ప్రభుత్వమిది



ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణాలే కాదు..అమ్మఒడి, ఆసరా, చేయూత, సున్నావడ్డీ, అవ్వాతాతలకు పింఛన్లు, రైతు భరోసా, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ జగనన్న మనసున్న ముఖ్యమంత్రి అన్పించుకున్నారు. పేదవారి మీద ప్రేమతో వారి జీవితాలు మారాలి, మార్చాలనే తపన పడు తున్నారు. నిజంగా పేదల ప్రభుత్వమిది.

– పూల జయమ్మ,కదిరి

జగనన్నకు రుణపడి ఉంటాం



సీఎం జగనన్న పేదల కోసం ఎంతో చేశారు. ఏ పథకం ప్రవేశ పెట్టినా మహిళలకే పెద్ద పీట వేస్తు న్నారు. కదిరికి గతంలో ఇన్ని ఇండ్లు ఎప్పుడూ ఇవ్వ లేదు. పేదలందరి సొంతింటి కల నెరవేరుతోంది. అది కూడా ఏ నాయకుడి సిఫారసు లేకుండానే అందరికీ ఇండ్లు వచ్చాయి. మహిళలంతా జగనన్నకు రుణపడి ఉంటాం.

– తులశమ్మ, కదిరి

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నల్లమాడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు బోటనీ, మ్యాథమేటిక్స్, ఫిజిక్స్, కం ప్యూటర్ సైన్స్ పరీక్షలు జరిగాయి. 148 మందికి గాను తొమ్మిది మంది విద్యార్థులు గైర్హాజర య్యారని ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు ఎం.చెన్నకేశవ తదితరులు పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాలు

తలుపుల: మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశా లల్లో 2024–25 విద్యాసంవత్సరానికి గాను ఒకటో తరగతిలో 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పిస్తు న్నట్లు ఎంఈఓ వెంకట్రాముడు బుధవారం తెలి పారు. ఈ నెల 14వ తేదీలోపు అర్హులైన పిల్లల తల్లిండ్రులు www.cse.ap.gov.in వెబ్‌సైట్‌లో సంబంధిత పత్రాలను జతపరిచి దరఖాస్తు చేసుకో వచ్చని సూచించారు. అనాథ పిల్లలు, హెచ్ఐవీ ప్రభావిత బాధితులకు 5 శాతం, షెడ్యూల్ కులా లకు 10 శాతం, షెడ్యూల్ తెగలకు 4 శాతం, బల హీన వర్గాల (బీసీ, మైనార్టీలు ఇతరులు)కు 6 శాతం చొప్పున రిజర్వేషన్ ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు ఎంఈఓ కార్యాలయం, సచివాలయం, నెట్ సెంటర్‌లలో సంప్రదించాలని సూచించారు.

బీఎల్‌ఓలతో సమావేశం

అమడగూరు: బీఎల్‌ఓలతో బుధవారం తహసీల్దార్ రామనాథరెడ్డి సమావేశం నిర్వహించారు. సిద్ధమైన ఓటరు జాబితాను ప్రతి ఒక్కరూ తమవద్ద ఉంచు కోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు స్లిప్పులు ఎలా పంపిణీ చేయాలో తెలియజేశారు. డబుల్ ఎంట్రీలు ఉన్నట్లయితే వారికి ఒక స్లిప్ మాత్రమే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సచివాలయాలతోనే గ్రామ స్వరాజ్యం



కొండకమర్లలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట



బండ్లపల్లిలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ఓడీచెరువు/ పుట్టపర్తి: మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థతో సాధ్యమైందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలన్నీ గ్రామస్థాయిలోనే అందుబాటులోకి వచ్చాయన్నారు. బుధవారం ఓడీ చెరువు మండలం కొండకమర్లలో రైతు భరోసా కేం ద్రం, సచివాలయాలు–1, 2 భవనాలు, అల్లాపల్లి పంచాయతీలోని అల్లాపల్లి వద్ద వ్యవసాయ గోడౌ న్‌ను ఎమ్మెల్యే దుద్దుకుంట ప్రారంభించారు. అలాగే కొత్తచెరువు మండలం బైరాపురం, బండ్లప ల్లిలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేం ద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల సముదాయాలకు జిల్లా అగ్రి అడ్వయిజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమ ణారెడ్డి తదితరులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పైరవీలకు తావు లేకుండా వలంటీర్ల ద్వారా ముం గిటకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జన్మభూమి కమిటీల చుట్టూ తిప్పే టీడీపీ అధి కారంలోకి రావాలా.. పారదర్శక పాలన, ముంగి టకే ప్రభుత్వ సేవలు తీసుకొచ్చిన వైఎస్సార్‌సీపీ కావాలా అనేది ప్రజలు ఆలోచించి ఎన్నికల్లో ఓటు వేయాలని సూచించారు. కొండకమర్ల కార్యక్రమం లో జిల్లా అగ్రి బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్‌రెడ్డి, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కొళ్ళ కృష్ణారెడ్డి, సర్పంచ్ శ్రావణి, ఎంపీ టీసీ సభ్యులు, తదితర నాయకులు పాల్గొన్నారు. బైరాపురం, బండ్లపల్లి కార్యక్రమాల్లో సర్పంచ్ గీతాబాయి, వైఎస్సార్‌సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మహబూబ్‌బాషా, మండల కన్వీనర్ జగ న్‌మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ గంగాదేవి శంకర్, తలమర్ల సొసైటీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, మటన్ శం కర్, మండల అగ్రి అడ్వయిజరీబోర్డు చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రాల ప్రారంభం

నల్లమాడ: మండలంలోని చారుపల్లి, రెడ్డిపల్లి గ్రామపంచాయతీ కేంద్రాల్లో నూతనంగా నిర్మిం చిన రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే దుద్దుకుం ట శ్రీధర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఆర్‌బీకే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు ప్రమీ లమ్మ, ప్రసాద్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, పీఆర్ జేఈ గురురాజు గుప్తా, మండల వ్యవసాయాధికారి సుమతి, గ్రామ వ్యవసాయ సహాయకులు శిరీష, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు అశ్వర్థనా రాయణ, సచివాలయ కన్వీనర్లు బయపరెడ్డి, రామ చంద్ర, భాస్కర్‌రెడ్డి, పుల్లారెడ్డి, రాఘవరెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

నేడు సచివాలయం ప్రారంభం

అమడగూరు: తుమ్మల గ్రామ సచివాలయ నూతన భవనాన్ని గురువారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఉదయం 8.30 గం టలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని వైఎస్సా ర్‌సీపీ నాయకులు తెలిపారు.

మహిళల అభ్యున్నతికి పెద్దపీట



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- మహిళా సాధికారతకు ప్రభుత్వం చేయూత
- ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- 260 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరిక

ధర్మవరం: రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి తెలిపారు. ధర్మవరంలో బుధవారం వైఎస్సా ర్‌సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 21వ వార్డు నుంచి 40వ వార్డులకు చెందిన 260 కుటుంబాలు వైఎస్సార్‌సీ పీలో చేరాయి. ఎమ్మెల్యే కేతిరెడ్డి వారందరికీ కండు వాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయా త్రలో ఇచ్చిన హామీల మేరకు సీఎం కాగానే అక్క చెల్లెమ్మలకు ప్రతి సంక్షేమ పథకంలోనూ పెద్దపీట వేశారన్నారు. ముఖ్యంగా అమ్మ ఒడి పథకం ద్వారా చదువుకునే పిల్లల తల్లుల ఖాతాల్లో ఏటా రూ.15వేలు జమ చేస్తున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల్లో 45 ఏళ్లు దాటిన మహిళలకు రూ.18,750 ఆర్థికసాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ ఆసరా ద్వారా ఏటా డ్వాక్రా రుణమాఫీ నిధులను జమ చేస్తున్నారని పేర్కొ న్నారు. స్థానిక సంస్థలు, నామినేటెడ్, కార్పొరేట్ పదవుల్లో మహిళలకు అత్యున్నత స్థానం కల్పించి మహిళా సాధికారత తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. మహిళలంతా ఏకతాటిపై నిలిచి రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ కోటిరెడ్డి బాలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, కౌన్సిలర్లు గోరకాటి పురుషోత్తంరెడ్డి, కడప రంగ స్వామి, రమాదేవి, చింతా యల్లయ్య, నాయకులు బడన్నపల్లి కేశవరెడ్డి, చాంద్‌బాషా, బాలం గోపాల్, మట్టిద్దుల కేశవరెడ్డి, తోపుదుర్తి వెంక ట్రాముడు, ఎస్పీ బాషా, వైఎస్సార్ మహిళా విభాగం అధ్యక్షురాలు కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హాల్‌మార్క్ ఉన్న బంగారమే స్వచ్ఛమైనది

పుట్టపర్తి అర్బన్: హాల్‌మార్క్ ఉన్న బంగారం స్వచ్ఛ మైనదని బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాం డర్డ్స్) ఎస్‌పీఓ అభిసాయి ఇట్ట తెలిపారు. బుధ వారం పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో నాణ్యతా ప్రమాణాలపై ప్రజలకు, పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. అభిసాయి మాట్లాడుతూ మొదట భారతీయ ప్రమాణాలను తెలుసుకోవాలని సూచించారు. భవన నిర్మాణాలు, రోడ్లు, పాఠశాల నిర్వహణ, నీటి సరఫరా, వ్యవ సాయం తదితర అంశాల్లో ఎలాంటి ప్రమాణాలు రూపొందించిందో వివరించారు. ఏ వస్తువులైనా కొనుగోలు చేసే ముందు ఐఎస్ఐ ముద్ర తప్పక చూడాలన్నారు. హాల్‌మార్క్ ఉన్న బంగారం మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.

పోలింగ్ కేంద్రం మార్చొద్దని వినతి

తలుపుల: తమ గ్రామం నుంచి మరొకచోటుకు పోలింగ్ కేంద్రం మార్చవద్దని ఎర్రసానిపల్లి గ్రామ స్తులు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనార్దన్‌రెడ్డి, ధర్మారెడ్డి, గంగిరెడ్డి, వెంకటరమణ, జనార్దన్‌రెడ్డి తదితరులు మాట్లా డుతూ గ్రామంలో 350 మంది ఓటర్లు ఉన్నారని, 60 ఏళ్లుగా ఇక్కడే పోలింగ్ కేంద్రం కొనసాగిందని తెలిపారు. ప్రస్తుత ఎన్నికల్లో ఇక్కడున్న పోలింగ్ కేంద్రాన్ని రెండు కిలోమీటర్ల దూరంలో కొరుగు ట్టుపల్లికి మార్పు చేశారన్నారు. అధికారులు పునరా లోచించి ఎర్రసానిపల్లిలోనే పోలింగ్ కేంద్రం కొన సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విదేశీ భక్తురాలి శివరాత్రి కానుకలు

పుట్టపర్తి రూరల్: సత్యసాయి బాబా భక్తురాలైన పోలండ్ మహిళ క్రిస్టినా బుధవారం పుట్టపర్తి సమీ పంలోని పలు పేద కుటుంబాలకు శివరాత్రి కాను కల కింద వస్త్రాలు, పది రకాల సరుకులు అందజే సింది. బాబా స్ఫూర్తితో పేదలకు తనవంతు సాయం చేస్తున్నట్లు ఆమె తెలిపింది.

వలంటీర్ల సేవలు అమోఘం

పుట్టపర్తి రూరల్: వలంటీర్ల సేవలు ఆమోఘమై నవని మున్సిపల్ విప్ సాయిగీత, కౌన్సిల్ సభ్యుడు లక్ష్మీపతి అన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరి ధిలోని 7, 8 వార్డుల సచివాలయాల్లో బుధవారం వలంటీర్లను సత్కరించారు.

కన్యకల గొందిలో శివరాత్రికి ఏర్పాట్లు

ముదిగుబ్బ: గంజేపల్లి వద్ద కన్యకల గొందిలో శివ రాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు సర్పంచ్ సంధ్యలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు శివ శంకర్ తెలిపారు.

వైభవంగా కల్యాణోత్సవం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని చెరువుకట్టవద్ద నున్న కాశీ విశాలాక్షి సహిత కాశీ విశ్వనాథస్వామి ఆలయంలో బుధవారం ప్రధాన అర్చకులు కైప ద్వారకనాథ్ శర్మ ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వ రుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా దామోదర్‌రెడ్డి

నల్లచెరువు : వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా నల్లచెరువు మండల కన్వీనర్‌గా గోరంట్లవారిపల్లికి చెందిన గోరంట్ల దామోదర్‌రెడ్డి నియమితుల య్యారు. కో కన్వీనర్లుగా పోలీస్ చిన్న రెడ్డెప్ప, ఫయాజ్, ఆంజనేయులు, సానే అమర్‌నాథ్‌రెడ్డి నియమితులైనట్లు మండల కన్వీనర్ తెలిపారు.

శుభకార్యం..

నల్లమాడ: కుటాలపల్లి వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఈశ్వర్‌రెడ్డి బుధవారం గృహ ప్రవేశం చేశారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

బత్తలపల్లి: గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో మేధాశక్తి, పట్టుదల ఉంటుందని దానిని సద్వినియోగం చేసు కుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని విద్యాధరి పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి అన్నారు. బుధవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు సరస్వతి పూజను వేదపండితులు రామకృష్ణచే నిర్వహించారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని 37వ వార్డు టీచర్స్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చందమూరి నారాయణరెడ్డి బుధ వారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పామిశెట్టి తాతయ్య, బొమ్మ హరి, మోహన్‌రెడ్డి, మిద్దె మల్లికార్జున, చెన్నా శివప్రసాద్, మద్దిలేటి మల్లికార్జున, బాబయ్య, ఎర్రిస్వామి, హనుమంతురెడ్డి, కాంట్రా క్టర్ చిన్నూరు రమేష్ పాల్గొన్నారు.

నేడు సచివాలయ ప్రారంభోత్సవం

కనగానపల్లి: తగరకుంటలో నూతన సచివాలయ భవనాన్ని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రారంభిస్తారని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తెలిపారు. అలాగే స్థానిక బస్టాండ్ సర్కిల్లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని కూడా ఆవిష్కస్తారని ఎంపీటీసీ కృష్ణారెడ్డి తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ధర్మవరం అర్బన్: యువత ఓటు హక్కును సద్విని యోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఓటు హక్కుపై సమావేశం నిర్వహించారు.

మహిళా సాధికారతతోనే అభివృద్ధి

ఎన్పీకుంట: మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమని ఆర్డీటీ ఏటీఎల్ టి.కృష్ణ పేర్కొన్నారు. బుధవారం దిన్నెమీదపల్లి ఆర్డీటీ పాఠశాలలో ఏటీ ఎల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సీఓ నారాయణ, మహిళలు పాల్గొన్నారు.

కనగానపల్లికి రూ.9.58 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ

కనగానపల్లి: 2023 ఖరీఫ్ పంట నష్టపరిహారం కింద మండలానికి రూ. 9.58 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైనట్లు ధర్మవరం ఏడీఏ కిష్టయ్య బుధవారం తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాలోనే అత్యధికంగా కనగానపల్లి మండలం లోని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పరిహారం అం దుతుందన్నారు. మండల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో 7,067 హెక్టర్లలో సాగు చేసిన పంట లకు సంబంధించి 4,910 మంది రైతుల ఖాతాల్లో పరిహారం జమ అవుతుందన్నారు. ఇందులో అత్యధికంగా పత్తి, వేరుశనగ పంట లకు హెక్టారుకు రూ.17,000 చొప్పున, మొక్క జొన్నకు రూ.12,500, కందికి రూ.10,000, ఆముదం పంటకు రూ.8500 ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైనట్లు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో సరస్వతీ పూజ

అమడగూరు: అమడగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు బుధ వారం భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ నిర్వహిం చారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కు లతో ఉత్తీర్ణత సాధించేలా ఆశీర్వదించాలని విద్యార్థులంతా వేడుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌బాబు, ఉపా ధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి



ధర్మవరంలో ఈవీఎం పనితీరుపై శిక్షణనిస్తున్న ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి

కదిరి అర్బన్: ఎన్నికల నియమావళిపై పాత్రికేయు లందరికీ అవగాహన ఉండాలని ఆర్డీఓ వన్నీవంశీ కృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం లో సాధారణ ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ)పై కదిరి డివిజన్ పాత్రికే యులందరికీ అవగాహన సమావేశం నిర్వహిం చారు. ఎన్నికల కోడ్, నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, పోలింగ్, ఫలితాల ప్రకటన వరకు జరిగే ప్రక్రియ గురించి డిజిటల్ స్క్రీన్‌పై వివరించారు. ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే రాజకీయ పార్టీల సభలు సమావేశాలు, అభ్యర్థులు చేసే వ్యయంపైనా నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కిరణ్, కదిరి తహసీల్దార్ పుల్లారెడ్డితో పాటు కదిరి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

అధికారులదే కీలకపాత్ర

ధర్మవరం అర్బన్: ఎన్నికలు సజావుగా జరగాలంటే అధికారులు కీలకపాత్ర పోషించాలని ఆర్డీఓ వెంకటశి వరామిరెడ్డి తెలిపారు. ధర్మవరం ఆర్డీఓ సమావేశ భవనంలో బుధవారం నియోజకవర్గంలోని తహసీ ల్దార్లు, నియోజకవర్గ సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్ ఆఫీసర్లు, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లకు ఎన్నికల విధి విధానాలు, బాధ్యతలు, ఈవీఎం, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాడ్‌ల వినియోగంపై శిక్షణ తరగతులు నిర్వ హించారు. ఆర్డీఓ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ఎన్నిక లను ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని సూచిం చారు.

పకడ్బందీగా పోలింగ్ ప్రక్రియ

బత్తలపల్లి: రానున్న ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ పక డ్బందీగా నిర్వహించాలని సెక్టోరియల్ అధికా రులు, సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలకు ధర్మవరం ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి సూచించారు. బుధవారం బత్తలపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని సెక్టోరియల్ అధికారులకు, సూపర్‌వైజర్లకు, బీఎల్‌ఓలకు ఈవీఎంలు, ఓటింగ్ ప్రక్రియలపై డో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు

ధర్మవరం: జిల్లాస్థాయి అబా కస్ పోటీల్లో ప్రతిభ చూపిన రూపరాజా పీసీఎంఆర్ పాఠ శాల విద్యార్థులను నిర్వాహ కులు బుధవారం అభినందిం చారు. విశ్వం ఎడ్యుకేట్ స్కూల్ ఆధ్వర్యంలో అనంతపురంలో జరిగిన అబాకస్ వేదిక్ మ్యాథ్స్ జిల్లాస్థాయి పోటీల్లో పీసీఎం ఆర్ పాఠశాల విద్యార్థులు ఆపియ మొదటి, సాయి షమిత ద్వితీయ, ఉషశ్రీ మూడో స్థానం సాధించారని చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రూపరాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ఒక వరం

ఓడీచెరువు : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం వరం లాంటిదని డాక్టర్ భానుప్రకాష్ పేర్కొన్నారు. మామిళ్ళకుంట్లపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 379 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.